# <u>పత్రికా ప్రకటన</u>

తేది.31.05.2018.

# మోటారు సైకిళ్ళను చోరీ చేసిన ఏడుగురు నిందితుల అరెస్ట్

***12 కేసుల్లో సుమారు రూ. 2.10 లక్షల విలువైన 12 మోటారు సైకిళ్ళు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.31.05.2018న సిసిఎస్ పోలీసులకు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో విజయవాడ రమేష్ హాస్పటల్ వద్ద ఒక వ్యక్తిని, జమ్మిచెట్టు సెంటర్ వద్ద ఒక వ్యక్తిని, బెంజ్‌సర్కిల్ సమీపంలో ఒక వ్యక్తిని, మహానాడు సెంటర్ వద్ద ఒక వ్యక్తిని, సున్నపుబట్టీల సెంటర్ వద్ద ఒక వ్యక్తిని, చల్లపల్లి బంగ్లా సమీపంలో ఒక వ్యక్తిని మరియు రామవరప్పాడు రింగ్ వద్ద మరో వ్యక్తిని మొత్తం ఏడుగురుని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఏడుగురు నిందితులు వేరు వేరుగా పార్కింగ్ చేసి ఉన్న మోటారు సైకిళ్ళను మారు తాళాలతో మరియు మోటారు సైకిళ్ళ వైర్లను కలుపడం ద్వారా మరియు హేండిల్ లాక్‌ను విరగ్గొట్టడం ద్వారా మోటారు సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు రూ.2.10 లక్షల విలువైన 12 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>

1) విజయవాడ క్రీస్తురాజుపుంకు చెందిన కోర్ను చంద్రశేఖర్ (21) **(పాత నేరస్థుడు)**
2) విజయవాడ మొగల్‌రాజుపురంకు చెందిన కంభంపాటి నాగరాజు (21) **(పాత నేరస్థుడు)**
3) గాయత్రినగర్‌కు చెందిన బైరి జయరాజు (21) **(పాత నేరస్థుడు)**
4) మాచవరం సున్నపుబట్టీల సెంటర్‌కు చెందిన గొంగటి క్రాంతికుమార్ (25)
5) క్రీస్తురాజుపురంకు చెందిన మొలుగుమాటి సురేష్ (24)
6) కృష్ణాజిల్లా నూజివీడుకు చెందిన వంటెద్దు కృష్ణ (25)
7) వత్సవాయి మండలంకు చెందిన నారపోగు గోపాల్ (28)

చెడు వ్యసనాలకు అలవాటు పడిన ఏడుగురు నిందితులు జల్సాలు చేయడానికి డబ్బు కోసం మోటారు సైకిళ్ళ దొంగతనాలను ఎంచుకుని విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వేరు వేరుగా మోటారు పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్ళను దొంగిలించడం జరిగింది. రాత్రి మరియు పగటి సమయాల్లో రద్దీ ప్రదేశాల్లో, వాణిజ్య సముదాయాల వద్ద, ఇంటి ఎదుట పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్ళను మారుతాళాలు ఉపయోగించడం ద్వారా, మోటారు సైకిళ్ళ వైర్లను కలుపడం ద్వారా లేదా హేండిల్ లాక్‌ను విరగ్గొట్టడం ద్వారా మోటారు సైకిళ్ళను దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో ఏడుగురు నిందితులు వేరు వేరుగా మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో 6, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో 2, సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మరియు పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మొత్తం 12 మోటారు సైకిళ్ళను దొంగిలించడం జరిగింది.

విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.31.05.2018న విజయవాడ నగరంలో వేరు ప్రాంతాల్లో వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి చోరీ చేసిన 12 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**ప్రజలకు గమనిక :**

ప్రజలు ప్రస్తుతం ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకుంటే సంఘంలో జరిగే పలు రకాల నేరాలను ప్రజా సహకారంతో అరికట్టవచ్చు. ఈ మధ్య కాలంలో వివిధ దొంగతనం కేసుల్లో నేరస్థులును గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషించాయి. ఏదైనా సంఘటన/నేరం జరిగినప్పుడు సాంకేతికంగా ఆధారాలను గుర్తించడం లేదా సేకరణ మరియు విశ్లేషణ ద్వారా తప్పు చేసిన వారిని పట్టుకునేందుకు సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. కావున ప్రతి వాణిజ్య సముదాయాలు, కాలనీలు, అపార్ట్‌మెంట్‌ల వద్ద లోపల మరియు వెలుపల హై రెసెల్యూషన్ సామర్థ్యం కలిగిన సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు ముఖ్యంగా రాత్రి సమయాల్లో అవి పని చేసే విధంగా ఎప్పటికప్పుడు పరిశీలించాలి. ముఖ్యంగా ఆ ప్రాంతంలో సీసీ కెమేరాల నిఘా ఉందని తెలిస్తే నేరస్తులు కూడా నేరం చేసేందుకు సాహసించరు. నేరస్తులను పట్టుకునేందుకు, నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమేరాలు కీలకపాత్ర పోషిస్తాయి.

--xx--